ప్రజల భద్రత కోసమే కార్డన్ సెర్చ్

- అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్
- 90 మంది సిబ్బందితో తనిఖీలు
- 38 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, 8.5 లీటర్ల లిక్కర్ స్వాధీనం

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 28 : ప్రజల భద్రత కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహించినట్లు అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ పేర్కొన్నారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు ఆదివారం నాగర్‌కర్నూల్ మండలంలోని మంతటిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 90 మంది సిబ్బంది 10 టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను, 8.5 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ రామేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, పది మంది ఎస్సైలు, 5 మంది కానిస్టేబుళ్లతో ఆపరేషన్ చేశామన్నారు. ఎన్నికల సందర్భంగా ఉచితంగా పంపిణీ చేయడానికి నిల్వ ఉంచిన మద్యం, వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రెషర్ కుక్కర్లు, ఫ్యాన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వస్తువులు ఎందుకు తీసుకొచ్చారనేది గుర్తిస్తామన్నారు. ఒక మద్యం బెల్ట్ షాపులో పరిమితికి మించిన లిక్కర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీలో దొరికిన వాహనాలన్నింటిని ఆధారా లు చూపిస్తే వెంటనే వదిలివేశారు. పత్రాలు లే ని వాహనాలను స్టేషన్‌కు తరలించారు. స్టేషన్ వచ్చి పత్రాలు చూపించి తమ వాహనాలను తీసుకెళ్లవచ్చన్నారు. ఎలాంటి ఆధారాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ కనకనయ్య, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మంతటిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

పట్టుబడిన వాహనాలతో డీఎస్పీ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మండల వైద్యాధికారి చంద్రశేఖర్

విలేకరులతో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి చంద్రశేఖర్

పెంట్లవెల్లి, ఏప్రిల్ 28 : ఈసారి ఎండ తీవ్రత అధికంగా ఉందని వచ్చే ఐదు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెంట్లవెల్లి మండల వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వేసవిలో వడగాడుల్పుతో కూడిన ఉష్ణాగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల గరిష్ఠంగా ఉష్ణాగ్రతలు నమోదు అ వుతున్నాయన్నారు. కావున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వర కు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్ద ని ఆయన సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సంప్రందించి చికిత్స పొందాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని ఆశ కార్యకర్తలతో ఓఆర్ఎస్ పౌడర్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు తీసుకొవచ్చని ఆయన తెలిపారు.

సివిల్ ర్యాంకర్ యశ్వంత్‌కు సన్మానం

యశ్వంత్‌ను అభినందిస్తున్న గిరిజన సంఘం నాయకులు

వెల్దండ, ఏప్రిల్ 28: మండలంలోని పోచమ్మగడ్డ తండాకు చెందిన సివిల్‌ర్యాంకర్ యశ్వంత్ నాయక్‌ను గిరిజన సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసిన లంబాడీ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్‌నాయక్, సీనియర్ నాయకుడు రమేశ్‌నాయక్, శ్రీనునాయక్, బక్క శ్రీనునాయక్ తదితరులు కలిసి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

మే డేను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్

పెంట్లవెల్లి, ఏప్రిల్ 28 : వచ్చే నెల 1న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించనున్న మే డేను విజయవంతం చేయాలని సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీఐటీయూ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మే డే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, తిమ్మస్వామి, చిట్టెమ్మ, ఈశ్వర్, శివలీల, అబులమ్మ, వెంకటమ్మ, చందు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

వెంకటయ్యకు నగదు అందజేస్తున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు

కల్వకుర్తి, ఏప్రిల్ 28: అనారోగ్యంతో బాధపడుతున్న కల్వకుర్తి పట్టణానికి చెందిన అధ్యాపకుడు జిల్లెళ్ల వెంకటయ్యను ఆదివారం కల్వకుర్తి మిత్ర ఫౌండేషన్ స భ్యులు పరిమర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశా రు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS31-1667	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016

పై వాహనం తేది : 30-04-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

బిజినేపల్లి, ఏప్రిల్ 28 : మండలంలోని పాలెంలోని తోటపల్లి సుబ్రమణ్యశర్మ పాఠశాలలో 1998-99 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు 25ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నిర్మాత పాఠశాల వ్యవస్థాపకుడైన సుబ్రమణ్యశర్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఆనాటి గురువులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. అనంతరం 1999 ఎస్ఎస్‌సీ బ్యాచ్ తరపున ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రామకృష్ణ కుటుంబానికి రూ.1.50వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. పాఠశాలకు రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాటి గురువులు హన్మంతు రావు, రామయ్య, గోపాల స్వామి, విద్యార్థులు విజయ్, నరేందర్, చంద్రశేఖర్, మహేశ్, రమేశ్, సురేందర్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నేడు మండల సర్వసభ్య సమావేశం

అమ్రాబాద్, ఏప్రిల్ 28 : మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మోహన్‌లాల్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది హాజరు కావాలని పేర్కొన్నారు.

'కాంగ్రెస్‌పై ఎన్నికల సంఘం నిఘా పెట్టాలి'

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 28 : గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బులు ఖర్చు చేసినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అలాంటి ప్రయత్నాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీపై ఎన్నికల సంఘం నిఘా పెట్టాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందన్నారు. ప్రజలకు తప్పుడు వాగ్దానాలను ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరు బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయుడికి ఆర్థికసాయం

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 28 : కల్వకుర్తి పట్టణం బాల్ రాంనగర్ కాలనీకి చెందిన ప్రైవేట్ విశ్రాంత ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డికి ఆయన శిష్యులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువు తిరుపతిరెడ్డి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న విద్యార్థులు ఆయనను పరామర్శించి రూ.42 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు భారతి, రియాజ్, గౌస్, ఫయాజ్, రాజేందర్, హరికృష్ణ, వేణు, ఖలీల్ తదితరులు ఉన్నారు.

'రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలి'

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 28 : గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పలు రూట్లలో నడిచిన ఆర్టీసీ బస్సులు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అర్ధాంతరంగా రద్దు చేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బందుల పాలవుతున్నారు. నల్లమల అటవీతీర గ్రామస్తుల రవాణాసౌకర్యం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొల్లాపూర్ డిపో నుంచి మండలంలోని ఎల్లూరు, నార్లాపూర్ మీదుగా మారెడుమాన్‌దిన్నె, యాపట్ల, అంబట్‌పల్లి, లింగాల, అచ్చంపేట వరకు రోజు ఉదయం, సాయంత్రం సమాయాల్లో ఆర్టీసీ బస్సులు నడిపారు. దీంతో నల్లమల తీర గ్రామాల ప్రజలకు రవాణ సౌకర్యం మెరుగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో ఈ రూట్‌లో అర్ధాంతరంగా బస్సును ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. దీంతో నల్లమల తీర గ్రామస్తులు నాలుగు నెలలుగా రవాణాసౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వనపర్తి జిల్లా కేంద్రం నుంచి వయా రేమొద్దుల, కొండ్రావుపల్లి, కల్వకోలు మీదుగా కొల్లాపూర్‌కు ఆర్టీసీ బస్సు నడిచేది. కొన్ని నెలలుగా ఈ రూట్‌లో ఆర్టీసీ అధికారులు బస్సును నిలిపివేశారు. ఇటు కొల్లాపూర్, అటు వనపర్తిలోనూ బస్సు డిపోలు ఉండి కూడా ప్రజల రాకపోకలకు అనువుగా బస్సులు నడపడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు పునరాలోచించి రద్దుచేసిన రూట్లలో బస్సులను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రూ.2.52 లక్షలు పట్టివేత

పట్టుబడిన నగదుతో ఎస్సై రాజశేఖర్

చారకొండ, ఏప్రిల్ 28: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా చెక్‌పోస్టు వద్ద ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా దేరకొండకు బైక్‌పై వెళ్తున అరుణ్‌కుమార్ వద్ద రూ. 2.52 లక్షలు నగదు లభ్య మైన్నట్లు ఎస్సై రాజశేఖర్ చెప్పారు. ఆ నగదుకు ఏలాంటి ఆధారాలు లేకపోవడంతో జిల్లా గ్రీవెన్స్‌సెల్‌కు పం పిస్తున్నట్లు తెలిపారు. తనిఖీలో హెచ్‌కానిస్టేబుల్ నాగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదం వితరణ

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 28 : అచ్చంపేట పట్టణంలో ప్రతి ఆదివారం ప్రసాద వితరణ ఏర్పాట్లు చేస్తున్నట్లు హరేకృష్ణ సెంటర్ నిర్వాహకుడు మహేశ్వర్‌దాస్ ప్రభు తెలిపారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అచ్చంపేట పరిసర గ్రామాల నుంచి వచ్చే వారి ఆకలిని తీర్చడానికి ఈ ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో గోవింద్ ప్రభు, బాదం రాజశేఖర్, బాలరాజు, చందు, లక్ష్మణ్, మురళి పాల్గొన్నారు.

30న విస్తృతంగా ఎన్నికల ప్రచారం

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం ఈనెల 30న కొల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రచారంలో పాల్గొంటారని, వారి పర్యటన వివరాలను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వర్గాలు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 30న ఉదయం 11గంటలకు కొల్లాపూర్‌లోని మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ పాల్గొంటారు. మధ్యాహ్నం 2గంటలకు వనపర్తి పట్టణంలో జరుగనున్న సభలో, సాయంత్రం 8గంటలకు నాగర్‌కర్నూల్‌లో ఆర్ఎస్పీ పాల్గొంటారని పార్టీ కార్యాలయం వర్గాలు తెలిపాయి. కోడేరు మండలానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొల్లాపూర్ మండలానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిన్నంబావి మండలానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్‌రెడ్డి, వీపనగండ్ల మండలానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, పెద్దకొత్తపల్లి మండలానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ కార్యాలయ వర్గాలు పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న మల్లురవి

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 28 : మండలంలోని బక్కలింగయ్యపల్లి, అక్కారం, ఆంజనేయులుతండా, ఘణపూర్, మన్నెవారిపల్లి, సిద్దాపూర్, బొమ్మనపల్లి, ఐనోల్, చందాపూర్, రంగాపూర్, నడింపల్లి, హాజీపూర్, పుల్జాల గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి, ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఐనోల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.

కుక్కలను పడుతున్న మున్సిపల్ సిబ్బంది

వీధి కుక్కల పట్టివేత

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 28 : రెండు రోజు కిందట పట్టణంలోని వివిధ కాలనీల్లో వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చిన వార్త 'విధి కుక్కల దాడి'లో పలువురికి గాయాలు అనే శీర్షికన 26వ తేదీన వార్త ప్రచురితమైంది. దీంతో ఆదివారం స్పందించిన చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్, కమిషనర్ శ్యాంసుందర్ ప్రత్యేక చొరవ తీసుకొని డాగ్ క్యాచర్ వారిని రప్పించి గ్రామంలో 50 కుక్కలను పట్టించామని తెలిపారు. కుక్కల దాడిలో గాయపడిన చిన్నారిని చైర్మన్, కమిషనర్‌లు పరామర్శించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

కొల్లాపూర్ రూరల్ , ఏప్రిల్ 28 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని నర్సింగరావుపల్లిలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్, దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు మహేశ్, శివకృష్ణ, బాలకృష్ణ, మద్దిలేటి, కురుమయ్య, రమేశ్, ధర్మరాజు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 28 : నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ అచ్చంపేట పట్టణంలో ప్రచారం చేశారు.

బల్మూరులో ఎంపీ రాములు..

బల్మూరు, ఏప్రిల్ 28 : నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ఎంపీ రాములు ఆదివారం మండలంలోని సీతారామపూర్, కొండనాగుల, బల్మూరు, అనంతవరం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలించాలని ఎంపీ రాములు ఓటర్లను కోరారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే శూన్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మనాయక్, పెద్దయ్య, వెంకటేశ్, రమేశ్, శ్రీనివాసులు, నాయక్, తిరుపతయ్య పాల్గొన్నారు.

మోదీతోనే దేశం అభివృద్ధి

వెల్దండ, ఏప్రిల్ 28: ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నం శేఖర్‌రెడ్డి అన్నారు. అదివారం వెల్దండ మండలం రాచూర్ గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో నాయకులు జంగయ్య, బాలస్వామి, సురేశ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది
నేను అనగా మహ్మద్ ముబిన్ ఉల్ అలి తండ్రి మహ్మద్ షఫీ ఉలాలి, , వయస్సు 57 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, హాజిబ్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, తేది:24-04-2024 రోజున ఇంటి నుండి ఆటోలో వెళ్ళుతుండగా 1టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్ళే దారిలో నా ప్రాపర్టీ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 1498/1985 పడిపోయినది. కావున దయచేసి ఎవరికైన దొరికినచో ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.
Cell: 9490585806

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

భానుడి భగ భగ

నిర్మానుష్యంగా మారిన బిజినేపల్లిలోని ప్రధాన రహదారి

బిజినేపల్లి, ఏప్రిల్ 28 : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఎండ తీవ్రత ఎక్కువైంది. ఉదయం 8 నుంచి రాత్రి 7 గంటల వరకు ఉక్కపోత, ఎండ తీవ్రతకు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఒక్కోసారి 42 వరకు ఉష్ణోగ్రత పెరిగి బిజినేపల్లిలోని ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి.

ఏదైనా పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు సైతం భయపడి ఇండ్లకే పరిమితమయ్యారు. దీనికితోడు వైద్య నిపుణులు, వాతావరణ శాఖవారు అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని ప్రజలకు సూచనలు చేస్తున్నారు.